# ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

## వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

## వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

**బులెటిన్ నెం. XXXIV/86/2023**

**రాష్ట్ర రైతాంగానికి**

**వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు**

**తేది: 28.10.2023 (శనివారం) నుండి 01.11.2023 (బుధవారం) వరకు**

**గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)**

**భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.**

**గత మూడు రోజుల వాతావరణం:**

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో వాతావరణం ప్రధానంగా పొడిగా ఉంది. పగటి ఉష్ణోగ్రతలు 31 నుండి 36 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 18 నుండి 25 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

**రాబోవు ఐదు రోజుల వాతావరణం:**

**హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో వాతావరణం ప్రధానంగా పొడిగా ఉండవచ్చు. పగటి ఉష్ణోగ్రతలు 31 నుండి 37 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 16 నుండి 24 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.**

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- **వేరుశనగ (దక్షిణ తెలంగాణా), కుసుమ, శనగ, ఆవాలు మరియు మొక్కజొన్న పంటలను నవంబర్ 15వ తేదీవరకు విత్తుకోవచ్చు.**
- **ప్రస్తుత పొడి వాతారవణం పరిస్థితులు వివిధ పంటలలో రసంపీల్చే పురుగులు ఆశించుటకు అనుకూలం.**
- **సిఫారసు చేసిన మొత్తం బాస్వరం ఎరువులను ఆఖరి దుక్కిలో లేదా పంట విత్తే సమయంలో మొత్తం అందించాలి.**
- **నత్రజని మరియు పోటాష్ ఎరువులను సిఫారసు చేసిన మోతాదు మరియు సమయంలలో మాత్రమే పంట విత్తే సమయం మరియు పైపాటుగా అందించాలి.**

**వరి**

- రాష్ట్రంలో పస్తుతం వరి పంట పూత, గింజ పాలు పోసుకోనె దశ, గింజ గట్టిపడే దశ నుండి పంట కోత దశలో ఉంది.
- **పంట కోతకు 10రోజుల ముందు నీటి తడులు ఇవ్వండం ఆపాలి.**
- **వరి యంత్రాలతో కోసేటప్పుడు వరి కొయ్యలు సాధ్యమైనంత వరకు నేలకు దగ్గరగా ఉండే విధంగా కోసుకోవాలి.**
- వరి సాగు చేసే రైతులు వరిగట్లను శుభ్రంగా ఉంచుకోవాలి లేనట్లయితే గట్లమీద ఉండే కలుపు మొక్కలపైన కాండం తొలుచు పురుగు, సుడిదోమ మరియు అగ్గి తెగులు కలుగచేసే కారకాలు నివసించి వరి పంటను ఆశించును.
- వరిలో పైపాటుగా రసాయన ఎరువులు దుబ్బు చేసే దశలో మరియు అంకురం తొడిగే దశలో బురద పదునులో మాత్రమే పొలంలో సమానంగా వెదజల్లి మరలా 48 గంటల తర్వాత నీరు పెట్టాలి.
- **వరిలో ఆకుముడత గమనించడమైనది. నివారణకు, 2 గ్రా. కార్టాప్ హైడ్రోక్లోరైడ్ లేదా 0.4 మి.లీ. క్లోరాంట్రినిలిప్రోల్ లేదా 0.1మి.లీ. ఫ్లూబెండమైడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరిలో అగ్గి తెగులు సోకుటకు అనుకూలం. తెగులు గమనించినచో నివారణకు ట్రైసైక్లాజోల్ 0.6 గ్రా. లేదా ఐసోప్రొథైయోలిన్ 1.5 మీ.లీ. లేదా కాసుగామైసిన్ 2.5 మీ.లీ. లేదా ట్రైసైక్లోజోల్ + మ్యాంకోజేబ్ మిశ్రమ మందు 2.5గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వరిలో ఆకుల కొనలనుండి క్రింది వైపుకు ఎండినట్లయితే బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులుగా గమనించవలెను. నివారణకు

- నత్రజని ఎరువులను వేయడం తాత్కాలికంగా వాయిదా వేయాలి మరియు పొలం నుండి నీటిని తీసివేయాలి.
- ప్లాంటోమైసిన్ 0.2గ్రా. + కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రా. లేదా అగ్రిమైసిన్ 0.4గ్రా. + కాపర్ఆక్సి క్లోరైడ్ 3గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరిలో కాండంతొలుచు పురుగు నివారణకు పిలకలు లేదా దుబ్బు చేసే దశలో కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను ఎకరాకి 10 కిలోల చొప్పున వేసిన రైతులు పొట్ట దశలో 0.3 మి. లీ. క్లోరాంట్రానిలిప్రోల్ లేదా 0.5 మి.లీ. టెట్రానిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- **వరిలో కాండం కుళ్ళు తెగులు గమనించడమైనది. నివారణకు 1.0 మి.లీ ప్రోపికొనజోల్ లేదా 2.0 మి.లీ హెక్సాకొనజోల్ లేదా 1మి.లీ. టెబుకొనజోల్ మందును లీటరు నీటికి కలిపి 15 రోజుల వ్యవధిలో 2సార్లు పిలకలు క్రిందివరకు తడిచేలా పిచికారి చేయాలి.**
- **వరిలో కంకినల్లి గమనించడమైనది. నివారణకు 5 మి.లీ. డైకోఫాల్ లేదా 1 మి.లీ. స్పైరోమేసిఫిన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- **వరిలో మెడవిరుపు తెగులు గమనించడమైనది. నివారణకు 2.5 గ్రా. ట్రైసైక్లోజోల్ + మాంకోజేబ్ లేదా 1.6 మి.లీ. ఐసోప్రోథయోలేన్ లేదా 2.5 మి.లీ. కాసుగామైసిన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. ఉధృతి అధికంగా ఉన్నట్లయితే 1 మి.లీ. అజాక్సీస్ట్రోబిన్ + ట్రైసైక్లోజోల్ లేదా 0.4 గ్రా. టెబుకోనజోల్ + ట్రైఫ్లోక్సీస్ట్రోబిన్ 75 డబ్ల్యు జి లేదా 2 మి.లీ. పికాక్సీస్ట్రోబిన్ + ట్రైసైక్లోజోల్ లేదా 1 మి.లీ. ఆజాక్సీస్ట్రోబిన్ + డైఫెన్ కొనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- వరిలో సుడిదోమ గమనించడమైనది. ఉధృతి తక్కువగా ఉన్నప్పుడు నివారణకు, ఎసిఫేట్ + ఇమిడాక్లోప్రిడ్ @ 1.5గ్రా. మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వరి అంకురం దశలో ఎలుకలు గమనించడమైనది. నివారణకు,
  - సామూహికంగా రైతులు నివారణ చర్యలు చేపట్టాలి.
  - పొలం గట్లను శుభ్రంగా ఉంచుకోవాలి. గట్లను పదునైన పారాతో చేక్కుకోవాలి.
  - ఎలుక కన్నాలను / బొరియలను మూసివేయాలి.
  - కన్నాలలో పొగను పంపించడంద్వారా ఎలుకలను నెమ్మదిగా నివారించవచ్చు.

## ప్రత్తి

- రాష్ట్రంలో ప్రత్తి పంట కాయ వృద్ధి చెందే దశ నుండి కాయ పగిలి ప్రత్తి ఏరే దశలో ఉంది (85-120 DAS).
- **ప్రత్తిలో బూడిద తెగులు గమనించడమైనది. నివారణకు, 3గ్రా. నీటిలో కరిగే గంధకం లేదా 2మి.లీ. హెక్సాకొనజోల్ లేదా 0.6గ్రా. టేబుకొనజోల్ + ట్రైఫ్లోక్సిస్ట్రోబిన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- **ప్రత్తిలో టొబాకోస్ట్రీక్ వైరస్ తెగులు గమనించడమైనది. నివారణకు,**
  - **గట్ల వెంబడి ఉండే వయ్యారిభామ, ఉత్తరేణి, గడ్డి చామంతి వంటి కలుపు మొక్కలను పూతకు రాకముందే పీకి తగులబెట్టాలి.**
  - **తామర పురుగులను అరికట్టడం వల్ల ఈ వ్యాధి వ్యాప్తిని కొంత మేరకు నివారించవచ్చు.**

- ○ **తామర పురుగుల నివారణకు 5మి.లీ. 1500పిపియం వేపనూనె + 2మి.లీ. ఫిప్రోనిల్ లేదా 0.25మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ లేదా 0.2గ్రా. ఎసిటామిప్రిడ్ లేదా 0.2గ్రా. థయోమిథాక్సామ్ లేదా 1.25గ్రా. డైఫెన్ థయూరాన్ మందును వారం వ్యవధిలో రెండుసార్లు మార్చి మార్చి మొక్కల మొదళ్ళు తడిచేలా పిచికారి చేయాలి.**
- **ప్రత్తిలో బాక్టీరియా ఆకుమచ్చ తెగులు గమనించడమైనది. నివారణకు 3గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ + 0.1గ్రా. ప్లాంటామైసిన్ లేదా పోషామైసిన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- ప్రత్తిలో కాయకుళ్ళు తెగులు గమనించడమైనది. నివారణకు 1మి.లీ. క్రెసాక్సిమ్ మిథైల్ లేదా 3గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ + 0.2గ్రా. పోషామైసిన్ లేదా ప్లాంటామైసిన్ లేదా 0.1 గ్రా. స్ట్రెప్టోసైక్లిన్ మిశ్రమ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రత్తిలో గులాబి రంగు పురుగు గమనించడమైనది. నివారణకు
  - ○ పొలంనుండి గుడ్డి పురుగులను ఏరి నాశనం చేయాలి.
  - ○ నివారణకు 2మి.లీ. క్వినాల్ ఫాస్ లేదా 1.5గ్రా. థయోడికార్బ్ లేదా 2.5 మి.లీ. క్లోరోపైరిఫాస్ లేదా 0.4 గ్రా. ఇమమేక్టిన్ బెంజోయేట్ మందును లీటరు నీటికి కలిపి వారం నుండి 10 రోజులకు ఒకసారి పిచికారి చేయాలి.
- ప్రత్తిలో రసం పీల్చే పురుగులు గమనించడమైనది. నివారణకు
  - ○ ముందు జాగ్రత్తగా కాండానికి మందు పూసే పద్ధతిలో మోనోక్రోటోఫాస్ + నీరు (1:4 నిష్పత్తి) మిశ్రమ ద్రావణాన్ని 30 మరియు 45 రోజుల పంట దశలో కాండం మీద పూయాలి.
  - ○ పురుగుల ఉధృతి తక్కువగా ఉన్నప్పుడు 5 మి.లీ. వేపనూనె, పురుగుల ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు నివారణకు 1.5 గ్రా. ఎసిఫేట్ లేదా 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా 0.2 గ్రా. ఎసిటామిప్రిడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
  - ○ ప్రత్తిలో పెనుబంక గమనించడమైనది. నివారణకు, ఫ్లునికామిడ్ 0.4గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## మొక్కజొన్న

- యాసంగి మొక్కజొన్న పంటను నవంబర్ 15వ తేదీ వరకు విత్తుకోవచ్చును.
- **యాసంగి మొక్కజొన్న పంటను బోదెలు మరియు కాలువల పద్ధతిలో విత్తుకోవాలి.**
- రైతులు పంటను విత్తిన 10రోజుల నుండి కత్తెర పురుగు నివారణ చర్యలు చేపట్టాలి. ముందు జాగ్రత్త చర్యగా 5మి.లీ. వేపనూనెను లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- రాష్ట్రంలో మొక్కజొన్న పంట గింజ గట్టిపడే దశ నుండి కోత దశలో ఉంది (85-120 DAS).
- నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు పైపాటుగా మోకాలి ఎత్తు దశలో ఎకరాకు 50 కిలోల యూరియా మరియు పూత దశలో 50 కిలోల యూరియా మరియు 17 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ను మొక్కలకు 5 సెం.మీ. దూరంలో మరియు అంతే లోతులో వేసి మట్టితో కప్పవలెను.

## సోయాచిక్కుడు

- రాష్ట్రంలో సోయాచిక్కుడు పంట గింజ గట్టిపడే దశ నుండి కోత దశలో ఉంది (100-120 DAS).
- **కోసిన విత్తనాన్ని ఆరబెట్టి 10-12శాతం తేమతో గోనే సంచులలో గాని లేదా 7శాతం తేమతో పాలిథిన్ బ్యాగులలో నింపి నేరుగా నేలపై కాకుండా చెక్క పలకలపై గాలిసోకే ప్రదేశాలలో నిలువ ఉంచాలి.**

## కంది

- రాష్ట్రంలో కంది పంట శాకీయ మరియు పూమొగ్గ దశలో ఉంది (85-120 DAS).
- **కందిలో శనగపచ్చ పురుగు నివారణకు, ఈ క్రింది సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటించాలి.**
  - **శనగ పచ్చ పురుగు లార్వాలను తినుటకు అనుగుణంగా ఎకరాకు 10-15 పక్షి స్థావరాలను ఏర్పరచాలి.**
  - **శనగ పచ్చ పురుగుల ఉనికిని గమనించుటకు ఎకరాకు 4 లింగాకర్షక బుట్టలను అమర్చాలి.**
  - **పురుగు గ్రుడ్లు, తొలిదశ లార్వాల నివారణకు, 5 శాతం వేపగింజల కషాయాన్ని పిచికారి చేయాలి.**
  - **ఉధృతి తక్కువగా ఉన్నప్పుడు 1.5గ్రా. ఎసిఫేట్ లేదా 2మి.లీ. క్వినాల్ ఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- **కందిలో పేనుబంక గమనించడమైనది. నివారణకు, 2మి.లీ. డైమిథోయేట్ లేదా 1.6మి.లీ. మోనోక్రోటోఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- **కందిలో ఆకుచుట్టు పురుగు గమనించడమైనది. నివారణకు 1.6 మి.లీ. మొనోక్రోటోఫాస్ లేదా 2 మి.లీ. క్వినాల్ఫాస్ 2.5 మి.లీ. క్లోరోపైరిఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- **కంది పంటలో ఫైటాప్తోర ఎండుతెగులు గమనించడమైనది. నివారణకు 2 గ్రా. మెటలాక్సిల్ మందును లీటరు నీటికి కలిపి తెగులు ఆశించిన మొక్కల మొదళ్ళ చుట్టూ పోయాలి.**

## యాసంగి పెసర మరియు మినుము

- పెసర మరియు మినుము పంటలో పొగాకు లద్దె పురుగు గమనించడమైనది. నివారణకు
  - పొలంనుండి గుడ్ల సముదాయాన్ని ఎరిపేయాలి.
  - జల్లెడగా ఉన్న పిల్ల పురుగులతో ఉన్న ఆకులను ఏరి నాశనం చేయాలి.
  - నివారణకు 2.5 మి.లీ. క్లోరోపైరిఫాస్ లేదా 1.6మి.లీ. మొనోక్రోటోఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- పెసర మరియు మినుము పంటలో రసం పీల్చే పురుగులు గమనించడమైనది. నివారణకు, 1.6 మి.లీ. మొనోక్రోటోఫాస్ లేదా 2మి.లీ. ఫిప్రోనిల్ లేదా 0.2గ్రా. ఎసిటామిప్రిడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## యాసంగి వేరుశనగ

- **యాసంగి వేరుశనగ పంటను నవంబర్ 15వ తేదీ వరకు దక్షిణ తెలంగాణా జిల్లాలలో విత్తుకోవచ్చును.**
- **మొదలు కుళ్ళు ఆశించే ప్రాంతాలలో పంట మార్పిడి తప్పని సరిగా పాటించాలి. ముందు జాగ్రత్త చర్యగా 1గ్రా. టేబుకొనజోల్ కిలో విత్తనానికి కలిపి విత్తనశుద్ధి చేయాలి.**

- వేరుశనగలో మొదలు కుళ్ళు తెగులు గమనించడమైనది. నివారణకు 2గ్రా. కార్బండజిమ్ + మాంకోజేబ్ మిశ్రమ మందును లీటరు నేటికి కలిపి మొక్కల మొదళ్ళ దగ్గర నేలను తడిచేటట్లు పిచికారి చేయాలి.
- వేరుశనగలో ఆకుముడత పురుగు గమనించడమైనది. నివారణకు 2.5మి.లీ. క్లోరిపైరిపాస్ లేదా 1.5గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వేరుశనగలో పొగాకు లద్దె పురుగు గమనించడమైనది. నివారణకు,
  - జల్లెడ ఆకులు ఏరి పురుగులను నాశనం చేయాలి.
  - ఎకరానికి 10-15పక్షి స్థావరాలను ఏర్పర్చుకోవాలి.
  - పురుగులు చిన్నవిగా ఉన్నప్పుడు 5శాతం వేపగింజల కషాయం పిచికారి చేయాలి.
  - ఎదిగిన లార్వా నివారణకు 1మి.లీ. నోవాల్యూరాన్ లేదా 0.2మి.లీ. ఫ్లూబెండమైడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## మిరప

- మిరపలో పచ్చ రబ్బరు పురుగు గమనించడమైనది. నివారణకు
  - ఎకరానికి 10-15 పక్షి స్థావరాలను ఏర్పరచాలి
  - గుడ్లు మరియు పిల్ల పురుగులను ఏరి నాశనం చేయాలి.
  - నివారణకు 0.5మి.లీ. ఫ్లూబెండమైడ్ + థయాక్లోప్రిడ్ లేదా 1.2మి.లీ. ఏమమేక్టిన్ బెంజోఎట్ + ఫిప్రోనిల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- **మిరపలో తెల్ల నల్లి (క్రింది ముడత) గమనించడమైనది. నివారణకు, 0.4గ్రా. ఎమమేక్టిన్ బెంజోఎట్ లేదా 1.5గ్రా. డైఫెన్ థయూరాన్ లేదా 1మి.లీ. స్పైరోమేసిఫెన్ లేదా 0.34మి.లీ. ఫెన్ ప్రోపాత్రిన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- **మిరపలో శనగపచ్చ పురుగు గమనించడమైనది. నివారణకు, 0.5 మి.లీ. ఫ్లూబెండమైడ్ + థయాక్లోప్రిడ్ లేదా 1.2మి.లీ. ఏమమేక్టిన్ బెంజోఎట్ + ఫిప్రోనిల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- **మిరపలో ఎండుతెగులు గమనించడమైనది. నివారణకు 3గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ లేదా 2.5గ్రా. మాంకోజేబ్ లేదా 1మి.లీ. ప్రోపికొనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- మిరపలో నులి పురుగులు గమనించడమైనది. నివారణకు,
  - ముందు జాగ్రత్త చర్యగా ఎకరానికి 200కిలోల వేపపిండి వేసుకోవాలి.
  - ఆశించిన తోటలో ఎకరానికి 12 కిలోల చొప్పున కార్బోఫ్యూరాన్ 3G గుళికలను వేసుకోవాలి.
- మిరపలో కొమ్మ ఎండు తెగులు గమనించడమైనది. నివారణకు, 3గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ లేదా 2.5 గ్రా. మ్యాంకోజేబ్ లేదా 1మి.లీ. ప్రోపికొనజోల్ లేదా 2గ్రా. కాప్టాన్ + హెక్సాకొనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- మిరపలో పొగాకు లద్దె పురుగు గమనించడమైనది. నివారణకు, 0.75మి.లీ. నోవల్యూరాన్ లేదా 0.25మి.లీ. స్పైనోసాడ్ లేదా 0.2మి.లీ. ఫ్లూబెండమైడ్ లేదా 0.3మి.లీ. క్లోరాంట్రినిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

- మిరపలో బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగులు గమనించడమైనది. నివారణకు, 3గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ + 0.1గ్రా. స్ట్రెప్టోసైక్లిన్ మందును లీటరు నీటికి 10-15రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.
- మిరపలో తామర పురుగులు గమనించడమైనది. నివారణకు, 1.5గ్రా. అసిఫేట్ లేదా 2మి.లీ. ఫిప్రోనిల్ లేదా 0.3గ్రా. థయోమిథాక్సం లేదా 1.0గ్రా. డైఫెన్ థయోరాన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- మిరపలో కోయినోఫొర కొమ్మకుళ్ళు తెగులు గమనించడమైనది. నివారణకు, 3 గ్రా. పైరాక్లోస్ట్రోబిన్ + మెటిరామ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- మిరపలో జెమిని వైరస్ (ఆకుముడత) తెగులు గమనించడమైనది. నివారణకు
  - వ్యాధి సోకిన మొక్కలను పీకి నాశనం చేయాలి
  - పొలం లో కలుపు మొక్కలను నివారించాలి.
  - పసుపు రంగు జిగురు అట్టలను ఎకరాకు 8-10 చొప్పున అమర్చాలి.
  - నివారణకు 1.5 మి.లీ. పైరిప్రాక్సిఫెన్ లేదా 1.0 మి.లీ. పైరిప్రాక్సిఫెన్ + ఫెన్ ప్రోపాత్రిన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**వంగ**

- వంగలో రసం పీల్చే పురుగులు ఆశించకుండా ముందు జాగ్రత్తగా 5 మి.లీ. వేపనూనె లీటరు నీటికి కలిపి ప్రధాన పొలంలో పిచికారి చేయాలి.
- వంగలో కొమ్మ మరియు కాయతొలుచు పురుగు నివారణకు ఎకరానికి 10-15 లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలి. తలలను త్రుంచి 10000 పి.పి.యమ్ వేపనూనెను 3 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే 0.25 మి.లీ. ఫ్లూబెండమైడ్ లేదా 0.4 గ్రా. ఇమామెక్టిన్ బెంజోయేట్ లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రినిలిప్రోల్.

**టమాట**

- **టమాటలో పొగాకు లద్దెపురుగు, శనగ పచ్చ పురుగు మరియు సూది పురుగుల నివారణకు**
  - **ఉధృతిని గమనించడానికి ఎకరాకు 10 చొప్పున లింగాకర్షకబుట్టలు అమర్చుకోవాలి.**
  - **అజాడిరక్టిన్ (వేపనూనె) 10000 పి.పి.ఎం 2-3 మి.లీ. మందును లీటరు నీటికి కలిపి 10 రోజులకు ఒకసారి పిచికారి చేయాలి.**
  - **ఈ పురుగుల ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు 1.5 మి.లీ. నోవాల్యూరాన్ లేదా 0.4 గ్రా. ఇమామెక్టిన్ బెంజోయేట్ లేదా 0.25 మి.లీ. ఫ్లూబెండమైడ్ లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రానిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- టమాటలో ఆకుమాడు తెగులు గమనించడమైనది. నివారణకు 3 గ్రా. మాంకోజేబ్ లేదా 1 మి.లీ. ప్రోపికొనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- టమాటలో తెల్ల దోమ గమనించడమైనది. నివారణకు,
  - పసుపు రంగు జిగురు అట్టలను ఎకరాకు 8-10 చొప్పున అమర్చాలి.

- 0.3గ్రా. థయోమిథాక్సిం లేదా 0.3మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## తీగజాతి కూరగాయలు

- తీగజాతి కూరగాయల పంటలలో రసంపీల్చే పురుగులు గమనించడమైనది. నివారణకు 2మి.లీ. ఫిప్రోనిల్ లేదా 1.5గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- తీగజాతి కూరగాయల పంటలలో పండు ఈగ గమనించడమైనది. నివారణకు 2మి.లీ. మలాథియాన్ లేదా 2మి.లీ ప్రోఫెనోఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- తీగజాతి కూరగాయల పంటలలో వెర్రి తెగులు గమనించడమైనది. నివారణకు
  - తెగులు సోకిన మొక్కలను పీకి నాశనం చేయాలి.
  - రసం పీల్చే పురుగులను నివారించాలి.
  - 2మి.లీ. డైమిథోయేట్ లేదా 2మి.లీ. ఫిప్రోనిల్ లేదా 0.7గ్రా. ఇమిడాక్లోప్రిడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- తీగజాతి కూరగాయల పంటలలో బూజు తెగులు నివారణకు, 2గ్రా. క్లోరోథాలోనిల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## పసుపు

- పసుపులో దుంప, వేరుకుళ్ళు తెగులు గమనించడమైనది. నివారణకు 2గ్రా. కాప్టాన్ లేదా 3గ్రా. కాపర్ఆక్సీక్లోరైడ్ మందును మొక్కల మొదళ్ళు తడిచేలా పోయాలి.
- దుంప తొలుచు ఈగ ఆశించకుండా ముందు జాగ్రత్త చర్యగా ఎకరాకు 100కిలోల వేప పిండిని మొక్కల మధ్య వేయాలి.
- **పసుపులో ఆకు మచ్చ మరియు తాటాకు తెగులు గమనించడమైనది. నివారణకు 1గ్రా. కార్బండాజిమ్ లేదా 1గ్రా. థయోఫానేట్ మిథైల్ లేదా 2గ్రా. కార్బండాజిమ్ + మాంకోజేబ్ మందును 15రోజుల వ్యవధిలో 3-4 సార్లు పిచికారి చేయాలి.**

## బత్తాయి మరియు నిమ్మ

- **బత్తాయిలో బంక తెగులు గమనించడమైనది. నివారణకు.**
  - **బంక కారి కుళ్ళిన బెరడును పూర్తిగా గోకి బార్డోపేస్టు లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ పేస్టు లేదా మెటలాక్సిల్ పేస్టు చెట్లకు పూయాలి.**
  - **కొమ్మలపై వచ్చే బంక తెగులు నివారణకు 1గ్రా. కార్బండజిమ్ మందును లీటరు నీటికి కలిపి 15రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.**
  - **కాయలు ఉన్న తోటకు రెండు రింగుల పద్ధతి లేదా డ్రిప్ పద్ధతిలో నీరు కట్టడం మంచిది.**
- **బత్తాయిలో మంగునల్లి గమనించడమైనది. నివారణకు, 3గ్రా. నీటిలో కరిగే గంధకము లేదా 3మి.లీ. డైకోఫాల్ లేదా 1మి.లీ. ప్రాపర్ జైట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**

- **నిమ్మలో పల్లాకు తెగులు గమనించడమైనది. న్వారణకు 5గ్రా. జింక్ సల్ఫేట్ + 2గ్రా. మాంగనీస్ సల్ఫేట్ + 2గ్రా. మెగ్నీషియం సల్ఫేట్ + 2గ్రా. ఫెర్రాస్ సల్ఫేట్ + 1గ్రా. బోరాక్స్ + 6గ్రా. క్యాల్షియం లేదా సున్నం + 10గ్రా. యూరియా మిశ్రమాన్ని లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**

## బొప్పాయి

- బొప్పాయిలో పిండి నల్లి గమనించడమైనది. నివారణకు,
  - తోటను కలుపు లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలి.
  - ముందుగా నీటిని పవర్ స్ప్రేయర్ ఎక్కువ వేగంతో పిచికారి చేయాలి. తరువాత వెంటనే 2మి.లీ. డైమిథోయేట్ లేదా 2మి.లీ. ప్రొఫెనోఫాస్ మందును లీటరు నీటికి కలిపి ప్రధాన కాండం, కొమ్మలు మరియు కాయలు బాగా తడిచేలా ఐదు రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.

## మామిడి

- మామిడిలో తేనె మంచు పురుగు, పిండి నల్లి మరియు పొలుసు పురుగుల ఉధృతి గమనించడమైనది. నివారణకు, 1.6మి.లీ. డైమిథోయేట్ మందును లీటరు నీటికి కలిపి ప్రధాన కాండం మరియు ప్రాథమిక కొమ్మలు తడిచేలా పిచికారి చేయాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి